# ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే అభివృద్ధి

- రూ. 23 కోట్లతో రోడ్డు నిర్మాణం పూర్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు


నేడు పూర్తయిన బీటీ రోడ్డు పనులు


నాడు అధ్వానంగా ఉన్న రోడ్డు

జక్రాన్‌పల్లి, అక్టోబర్ 24 : ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పల్లెలు, పట్టణాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి. గత పాలకుల హయాంలో అభివృద్ధి గురించి పట్టించుకున్నవారే కరువయ్యారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ హయాంలో పల్లెలు, తండాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి. ఒకప్పుడు వర్షాలు కురిస్తే చాలు జక్రాన్‌పల్లి మండలం పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయేవి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఉధృతంగా వాగు ప్రవహిస్తే లోలెవల్ వంతెనపై నుంచి ప్రజలు భయం.. భయంగా రాకపోకలు సాగించే వారు. హై లెవల్ వంతెన నిర్మించాలంటూ గత పాలకులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. పట్టించుకునే నాయకులే కరువయ్యారు. కానీ.. స్వరాష్ట్రం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చొరవతో ఇరుకు రోడ్లకు స్వస్తి పలికి విశాలమైన రోడ్లను నిర్మించారు. ఇప్పటికే ఒక్కో గ్రామాన్ని కలుపుతూ డబుల్ లేన్ బీటీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. ప్రతి గ్రామంలో బీటీ రోడ్లు నిర్మిస్తుండడంతో గ్రామాల రూపురేఖలు మారిపోతున్నాయి. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జక్రాన్‌పల్లి మండలవాసుల చిరకాల కోరిక అయిన డబుల్ రోడ్లు, వంతెన పనులకు సీఎం కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అభ్యర్థన మేరకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి రూ.23 కోట్లు మంజూరు చేశారు. దీంతో జక్రాన్‌పల్లి మండలం 44 నంబర్ జాతీయ రహదారి పడకల్ తండా నుంచి చేంగల్ వరకు సింగిల్ లేన్ రోడ్డును సుమారు 15 కిలో మీటర్ల వరకు డబుల్ లేన్ బీటీ రోడ్డుగా నిర్మించనున్నారు. మారుమూల గ్రామాలైన కలీగోట్, చింతలూరు, చేంగల్, పడకల్ మనోరాబాద్, పడకల్ తండాలకు రహదారుల నిర్మాణానికి రూ.19 కోట్లు, కలీగోట్ హైలెవల్ వంతెనకు రూ.4కోట్లుతో పనులు పూర్తయ్యాయి.

**పూర్తయిన బ్రిడ్జి నిర్మాణ పనులు..**

కలీగోట్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం పడకల్ తండా నుంచి చింతలూర్ గ్రామ శివారు వరకు బీటీ రోడ్లు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. చేంగల్ వరకు డబుల్ లేన్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. మనోరాబాద్ బైపాస్ రోడ్డు కలీగోట్ గ్రామాల మధ్య వంతెన నిర్మించారు. పడకల్ తండా నుంచి డబుల్ లేన్ బీటీ రోడ్లను నిర్మించి కలీగోట్ మీదుగా బ్రిడ్జికి అనుసంధానం చేశారు. దీంతో ఆర్టీసీ బస్సును నడుపుతున్నారు. దీంతో నిజామాబాద్, ఆర్మూర్‌లో చదువుకునేందుకు వెళ్లే విద్యార్థులు, ప్రయాణికులకు రవాణా సౌకర్యం మెరుగు పడింది. జక్రాన్‌పల్లి నుంచి భీమ్‌గల్ వరకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడడంతోపాటు రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

### ప్రయాణం చాలా ఇబ్బందిగా ఉండేది



గతంలో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే చాలా ఇబ్బంది పడేవాళ్లం. వాహనాలు పాడయ్యేవి. ప్రమాదాలు కూడా జరిగేవి. డబుల్ లేన్ రోడ్లకు హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 23 కోట్లు మంజూరు కావడం సంతోషంగా ఉంది. దీనికి కృషి చేసిన రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు, సీఎం కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

**- చేతనావిజయ్‌రెడ్డి, కలిగోట్ సర్పంచ్**

### బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటా..



పడకల్ తండా నుంచి చేంగల్ వరకు డబుల్ లైన్ రోడ్డు హైలెవల్ వంతెనకు నిధులు మంజూరు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించిన రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ధన్యవాదాలు. బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం.

**- సుకన్య ప్రసాద్, చింతలూర్ సర్పంచ్**

### డబుల్ రోడ్డు అవుతుందని అనుకోలేదు



పడకల్ తండా నుంచి చేంగల్ వరకు డబుల్ లేన్ రోడ్డు అవుతుందని ఎప్పుడూ అనుకోలెదు. రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడ్డాం. సమైక్యపాలనలో ఎవరూ మమ్మల్ని పట్టించుకోలేదు. స్వరాష్ట్రంలో కేసీఆర్ హయాంలోనే పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయి. వాగులపై హైలెవల్ వంతెన నిర్మించిన దేవుడు సీఎం కేసీఆర్ సల్లంగ ఉండాలి.

**- కాకరకాయల మధు**



విజయదశమి సందర్భంగా మంగళవారం ప్రగతి భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కామారెడ్డి పట్టణ బీఆర్‌ఎస్ నాయకులు కలిసి పూల మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు కుమార్‌గౌడ్, మహ్మద్ జమీల్ అహ్మద్, కృపాల్, అమీర్ ఉన్నారు.

– కామారెడ్డి, అక్టోబర్ 24

#### కాంగ్రెస్ మాటలు విని

# కర్ణాటక మోసపోయింది

- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిస్తాం
- కర్నాటక రాష్ట్ర రైతులు, ప్రజలు


మాట్లాడుతున్న కర్ణాటక రాష్ట్ర రైతులు, ప్రజలు

నిజాంసాగర్, అక్టోబర్ 24: కర్ణాటక రాష్ట్రంలో కాం గ్రెస్ పార్టీ చెప్పిన మాటలు విని, వారికి అసెంబ్లీ ఎన్నిక ల్లో ఓటు వేసి గెలిపిస్తే ప్రభుత్వం ఏర్పడి సుమారు ఆరు నెలలు గడుస్తున్నా.. ఇచ్చిన హామీలన్నీ బూటకమని తేలిందని జుక్కల్ నియోజకవర్గం సరిహద్దు కర్ణాటక రాష్ట్రానికి చెందిన రైతులు, ప్రజలు అన్నారు. జుక్కల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావే శంలో కర్ణాటక రాష్ట్రం కరంజీ గ్రామానికి చెందిన రాంరెడ్డి, సురేశ్ ఎక్లారా, విజయ్‌కుమార్ చిక్లీ మాట్లా డుతూ.. ఆరు నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజ స్వరూపం బయటపడిందన్నారు. ఎన్నికలకు ముందు వారు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని వాపోయారు. తెలంగాణలో మంచి పాలన కొనసాగు తున్నదని, కాంగ్రెస్ నాయకుల మాటలు విని ఆ పార్టీకి ఓటు వేశారో ఇక అంతేగతి అన్నారు. తాము పడుతు న్న కష్టాలు మీరు పడొద్దని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తు తం కొనసాగుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మరో మారు అవకాశం ఇవ్వాలని సూచించారు. జుక్కల్ నియోజకవర్గంలో ప్రస్తుతం కనిపిస్తున్న అభివృద్ధి చాలా బాగున్నదని, పది సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. తాము మోసపోయినట్లు ఇక్కడి ప్రజలు మోసపోవొద్దని తాము మాట్లాడుతున్నామని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన ఐదు పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కుటుంబ పెద్దకు రెండు వేల రూపాయలు, పది కిలోల ఉచిత బియ్యం వంటి హామీలు ఏమీ అమలు కావడం లేదన్నారు. ఇప్పటికే తాము బాధపడుతున్నామని, రానున్న లోక్‌సభ, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిస్తామని వారు స్పష్టం చేశారు. సమావేశంలో కర్ణాటక రాష్ట్రవాసులు కల్లె స్వామి, మొయినుద్దీన్ కొల్లూర్, బాలాజీ ఔరాద్, చెరప్పా బీదర్, కృష్ణ బాదల్‌గావ్, బస్వరాజ్ బెళకొని తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్‌కు మద్దతుగా యూపీ రైతు ప్రచారం**

ఆర్మూర్, అక్టోబర్ 24: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేయడానికి ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని బలియా జిల్లా నుంచి రైతు నాయకుడు రాఘవేంద్రకుమార్ హైదరాబాద్ వచ్చారు. ఈ మేరకు ఆయనను దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కోటపాటి నర్సింహానాయుడు మంగళవారం కలిశారు. రైతు నాయకుడు రాఘవేంద్రకుమార్ హైదరాబాద్ కేంద్రంగా ఉంటూ రాష్ట్రంలోని రైతులు, దళితులను ఉత్తేజపరిచి కేసీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో స్థిపరడిన యూపీ ప్రజలను ప్రత్యేకంగా కలువనున్నారు.

పేదలు, రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను వారికి వివరించి మద్దతును కూడగట్టనున్నారు. తన ఆహ్వానం మేరకు హైదారబాద్‌కు వచ్చిన రాఘవేంద్రకుమార్‌కు వసతి, భోజన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు కోటపాటి తెలిపారు. రాఘవేంద్రకుమార్ నెల రోజుల పాటు ఇక్కడే ఉండి ప్రచారం చేస్తారని చెప్పారు. గతేడాది ఆగస్టులో సీఎం కేసీఆర్ నిర్వహించిన అఖిల భారత రైతు నాయకుల సదస్సుకు హాజరైన రాఘవేంద్రకుమార్ ..కేసీఆర్ ఇచ్చిన అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ పిలుపునకు అభిమానిగా మారాడు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కేసీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేయడానికి వచ్చిన రాఘవేంద్రకుమార్‌కు కోటపాటి ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.

# సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలి

- రూరల్‌లో 28న దళితుల ఆత్మీయ సమ్మేళనం
- రైతులందరూ తరలిరావాలి : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపు


ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని ఎమ్మెల్యే బాజిరెడ్డిని ఆహ్వానిస్తున్న రూరల్ సెగ్మెంట్ దళితసంఘాల నాయకులు

నిజామాబాద్ రూరల్, అక్టోబర్ 24 : దళితవర్గ ప్రజలందరూ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులకు అండగా నిలువాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాస ప్రాంగణంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ విభాగం అధ్యక్షులు, నాయకులు ఎమ్మెల్యేను మంగళవారం కలిసి సన్మానించారు. ఈ నెల 28న డిచ్‌పల్లి మండలంలోని నడిపల్లి శివారులో ఉన్న జీ-కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే రూరల్ నియోజకవర్గంలోని దళితుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఇందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి మండలం నుంచి 250 బైక్‌లతో ర్యాలీతోపాటు మొత్తం 3500 మంది ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. అనంతరం దళిత నాయకులతో బాజిరెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని తెలిపారు. దళితులకు ఉపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో దళితబంధు పథకం ద్వారా రూ.10లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున దళితబంధు పథకం కింద ఎంపిక చేసిన కుటుంబాలకు ఎన్నికల అనంతరం ఆర్థికసాయాన్ని అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. సమావేశంలో బీఆర్‌ఎస్ ఎస్సీసెల్ ప్రతినిధులు పాశం కుమార్, పద్మారావు, కంజర భూమయ్య, గోర్కంటి లింగన్న, ప్రమోద్, కిష్టయ్య, నట్ట భోజన్న, దేవరాజ్, ఎస్పీ లింగం, దిలీప్, సుభాష్, సంజీవ్, గంగాదాస్ పాల్గొన్నారు.